ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 26
సంచిక : 139
పేజీలు : 3
మంగళవారం, ఫిబ్రవరి 10, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




## పోలింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు..

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**టీ మీడియా ,ఫిబ్రవరి 9, ఖమ్మం:**మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మునిసిపల్ ఎన్నికలపై సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, సాధారణ ఎన్నికల పరిశీలకులు పవన్ కుమార్ లతో కలిసి పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ఖమ్మం జిల్లా పరిధిలో 5 మున్సిపాలిటీల్లో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ఎన్నికల పరిశీలకుల సమక్షంలో మూడవ ర్యాండమైజేషన్ పూర్తిచేసి పోలింగ్ బృందాలను ఫైనల్ చేసామని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పకడ్బందీగా ఏర్పాటు చేశామని, అక్కడ పోలింగ్ సిబ్బందికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ కూడా పూర్తయినట్లు, కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ అందించామని, కౌంటింగ్ హాల్స్ నందు అవసరమైన ఏర్పాట్లు కల్పించామని కలెక్టర్ తెలిపారు.100 శాతం పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విజయవంతంగా పూర్తి చేసామని, పోలింగ్ ముగిసిన వెంటనే సిబ్బందికి అవసరమైన టిఏ, డిఏ ల చెల్లింపులు జరిపేలా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రతి మున్సిపాలిటీకి ఒక ఇంచార్జి అధికారి ఎన్నికల నిర్వహణ కోసం కేటాయించా మన్నారు. పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు భద్రత ఏర్పాటు చేశామని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా పటిష్ఠంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## 11 తర్వాత మీ సంగతి తేలుస్తా

### -చందాలు.. దందాలు చేస్తే.. కింద పడుద్ది

### -బొక్కలోకి పంపడం ఖాయం మంత్రి పొంగులేటి

**టి మీడియా , ఫిబ్రవరి 9 , ఖమ్మం రూరల్ :** రాజకీయాల ముసుగులో అరాచకాలు చేస్తామన్నా... ఫోన్లలో బెదిరింపులకు దిగినా సహించేది లేదు. 11వ తేదీ ఎన్నికలు ముగియనివ్వండి.. హద్దులు దాటిన ప్రతి ఒక్కరి లెక్క తేలుస్తా. చందాలు, దందాలు చేస్తే కింద పడుద్ది జాగ్రత్త! తింగరి వేషాలు వేస్తే ఊరుకోం.. చట్టప్రకారం మీ అందరినీ బొక్కలో వేయించడం ఖాయం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యర్థులను హెచ్చరించారు. ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద సోమవారం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు.?ప్రచార పర్వంలో ప్రత్యర్థుల తీరుపై మంత్రి నిప్పులు చెరిగారు. "ఎవరైనా కారుకూతలు కూస్తే చట్టరీత్యా ఉక్కుపాదం మోపుతాం. మీ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరు. మీ దందాలకు, దౌర్జన్యాలకు ప్రజలు ఈ ఎన్నికలతో ఫుల్ స్టాప్ పెట్టబోతున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలి.. అశాంతి సృష్టించాలని చూస్తే ఉక్కుపాదం మోపుతాం" అని స్పష్టం చేశారు.

**మీరు అభివృద్ధి ఎలా చేస్తారు?**

రంగురంగుల కండువాలు వేసుకుని వస్తున్న నాయకులను మంత్రి సూటిగా నిలదీశారు. "అభివృద్ధి చేయాలంటే ప్రభుత్వ సాయం ఉండాలి. అధికారంలో ఉన్న మేమే పనులు చేయగలం. ఏ అధికారం ఉందని మీరు మేలు చేస్తామంటూ ప్రజల వద్దకు వస్తున్నారు? పదేళ్లు అధికారంలో ఉన్న ఆ 'దొర'లకు పేదలకు ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం లేదు" అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్త రేషన్ కార్డులు, హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీల పెంపు వంటి ఎన్నో సంక్షేమ ఫలాలను అందించామని గుర్తుచేశారు.సభ అనంతరం వరంగల్ క్రాస్ రోడ్డు నుంచి నాయుడు పేట సర్కిల్ వరకు వేలాది మందితో జరిగిన భారీ ర్యాలీలో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ముగిసిన ప్రచారం

### -కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**టీ మీడియా ,ఫిబ్రవరి 9, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లాలో ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌ను దృష్టిలో ఉంచుకుని, ఎన్నికల ప్రచారం 09-02-2026 సాయంత్రం 5.00 గంటలతో పూర్తిగా ముగిసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్‌కు ముందు 48 గంటల నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్) అమలులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ మున్సిపాలిటీల చట్టం, 2019లోని సెక్షన్ 209 ప్రకారం, నిశ్శబ్ద వ్యవధి సమయంలో ఎవరూ కూడా ఎన్నికలతో సంబంధం ఉన్న ఎలాంటి బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రజలను ఉద్దేశించి ఎన్నికల ప్రచార ప్రసంగాలు చేయడం, సినిమా, టెలివిజన్, ఇతర ఎలక్ట్రానిక్ మాధ్యమాలు, మొబైల్ ఫోన్లు మరియు సోషల్ మీడియా ద్వారా ఎన్నికల ప్రచారం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. అలాగే రాజకీయపరమైన ఎస్ఎంఎస్‌లు, బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపడం లేదా ఇతర వినోద కార్యక్రమాల ద్వారా ప్రజలను ఆకర్షిస్తూ ఎన్నికల ప్రచారం చేయడం చట్టవిరుద్ధమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. నిశ్శబ్ద వ్యవధి సమయంలో సోషల్ మీడియాలో ప్రసారం అయ్యే సందేశాలను నిశితంగా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు.

నిశ్శబ్ద వ్యవధి నిబంధనలను ఉల్లంఘించినట్లయితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం జారీ చేసిన సూచనలు, ఆదేశాలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, ఎంసీసీ బృందాలు మరియు పోలీస్ అధికారులు పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, కళ్యాణ మండపాలు, హోటళ్లు, లాడ్జింగ్ కేంద్రాల్లో విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఒపీనియన్ పోల్స్, ఎగ్జిట్ పోల్స్ నిర్వహణ పూర్తిగా నిషేధమని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు మరియు ప్రజలు ఎన్నికల నిబంధనలను పాటిస్తూ పూర్తి స్థాయిలో సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కోరారు.

## గాడిలో పడ్డ యూరియా యాప్

### -సులభంగా లక్ష బస్తాల యూరియా పంపిణీ



**టీ మీడియా ,ఫిబ్రవరి 9, మహబూబాబాద్:** వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు పంటల సాగుకు అవసరమైన యూరియా పంపిణీ సులభంగా చేయడానికి ప్రవేశపెట్టిన యాప్ మొదట్లో కొంత తట పటా యించగా, బాలారిష్టాలను దాటి ఇప్పుడు యూరియా యాప్ సరైన గాడిలో పడింది. మహబూబాబాద్ జిల్లాలో గత పది రోజుల నుండి రైతులు యాప్ ద్వారా పంటల సాగుకు అవసరమైన యూరియాను యాప్ ద్వారా బుక్ చేసుకుని సులువుగా పొందుతున్నారు.ఇందుకోసం వ్యవసాయ శాఖ జిల్లా స్థాయి అధికారులు మొదలుకొని క్లస్టర్ ఏఈఓ వరకు యాప్ ద్వారా యూరియా పొందడానికి రైతులకు అవసరమైన సలహాలు సూచనలు ఇస్తున్నారు. జిల్లాలోని మారుమూల గ్రామాల్లో నెట్వర్క్, ఇతర సాంకేతిక సమస్యలను కూడా అతిక్రమించే విధంగా ప్రత్యామ్నాయ విధానాలను క్షేత్రస్థాయికి వెళ్లి రైతులకు వివరిస్తూ యాప్ ద్వారా యూరియా సులభంగా పొందే విధంగా చర్యలు తీసుకుంటు న్నారు.దీనితో మహబూబాబాద్ జిల్లాలోని 18 మండలాల్లో యాసంగి సీజన్ లో 2,73,000 ఎకరాల భూమిలో సాగుచేసిన వరి, మొక్కజొన్న పంటలతోపాటు వానకాలంలో సాగు చేసిన మిర్చి తదితర పంటలకు అవసరమైన యూరియాను గత నెల 29 నుండి ప్రత్యేక యాప్ ద్వారా పొందుతున్నారు. మొత్తంగా ఈ పంట సీజన్ పూర్తయ్యేవరకు మూడు లక్షల ఎకరాల భూమిలో సాగైనా పంటలకు అవసరమైన యూరియాను పూర్తిగా యాప్ ద్వారా అందించడానికి ఏర్పాట్లు చేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని సరిత తెలిపారు.ఇప్పటివరకు 30, 275 మంది రైతులు 1,27,075 యూరియా బస్తాలను యాప్ ద్వారా పొందడానికి బుక్ చేసుకున్నారని, అందులో 1,03,519 బస్తాల యూరి యాను తీసుకెళ్లారని చెప్పారు. యాప్ ద్వారా యూరియా కోసం బుక్ చేసుకున్న రైతులకు యూరియా పొందడానికి 24 గంటల గడువు ఉంటుందని, ఆ గడువులోగా తీసుకోకుంటే మళ్లీ బుక్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఎకరం పంటకు మూడు బస్తాల యూరియా ఇవ్వడం జరుగుతుందని, ఒకేసారి మూడు బస్తాలు, లేదంటే రెండు ఒకటి చొప్పున కూడా తీసుకోవచ్చని చెప్పారు.తమకు అందుబాటులో ఉన్న ఎరువుల విక్రయ షాపులో స్టాకు యాప్ ద్వారా చూసుకొని పొందవచ్చని చెప్పారు. యాప్ బుకింగ్ ద్వారా జిల్లాలో యూరియా పంపిణీ నిర్వహిస్తున్నామని, గత పది రోజుల నుండి ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా సజావుగా సాగుతోందని డీఏవో చెప్పారు. గంటల తరబడి క్యూలో

మిగతా 3లో

## మహిళ అరెస్టు, రిమాండ్ కు తరలింపు



**టీ మీడియా, ఫిబ్రవరి 9, తిరుమలాయపాలెం** :తిరుమలాయపాలెం మండల పరిధిలోని హైదర్ సాయి పేట గ్రామంలో 2025 డిసెంబర్ నెల 22వ తారీఖున చల్లా వసంత ఇంట్లో పట్టపగలు దొంగలు పడి ఇంట్లో ఉన్న బీరువాలో మూడు తులాల స్వాతి హారం దొంగలించుకొని పోవడం జరిగిందని చల్లా వసంత ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం ప్రారంభించడం జరిగింది. దర్యాప్తులో భాగంగా అనుమానంగా ఉన్న కొంతమందిని విచారించడం జరిగింది. అట్టి విచారణలో అదే గ్రామానికి చెందిన మహిళ పసల మమత భర్త పేరు ఉప్పలయ్య.... అను ఆమె తను చేసిన నేరాన్ని ఒప్పుకోవడం జరిగింది. తాను దొంగలించిన సొత్తును సోమవారం పోలీస్ స్టేషన్ నందు అప్పజెప్పడం జరిగింది. అట్టి చోరీ అయిన బంగారు స్వాతి హారం విలువ సుమారు మూడు లక్షల రూపాయల గల దానిని స్వాధీనపరుచుకొని నేరస్తురాలిని అరెస్టు చేసి, ఈరోజు కోర్టు నందు హాజరు వచ్చినట్లు తిరుమలాయపాలెం ఎస్సై జగదీష్ తెలిపారు.




## సిబ్బంది రాండమైజేషన్ పూర్తి

**-జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**టీ మీడియా ,ఫిబ్రవరి 9, భద్రాద్రి కొత్తగూడెం :** ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు అమయ్ కుమార్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి తదితర అధికారుల సమక్షంలో ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నిర్వహించనున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక ప్రిసైడింగ్ అధికారి మరియు ముగ్గురు ఓపిఓలు చొప్పున ఎన్నికల సిబ్బందిని, అదనంగా 20 శాతం రిజర్వు సిబ్బందిని రాండమైజేషన్ విధానం ద్వారా కేటాయించినట్లు తెలిపారు.అశ్వారావుపేట మున్సిపల్ పరిధిలో మొత్తం 42 మంది ప్రిసైడింగ్ అధికారులు, 126 మంది ఓపిఓలను కేటాయించినట్లు తెలిపారు.ఇల్లందు మున్సిపల్ పరిధిలో మొత్తం 62 మంది ప్రిసైడింగ్ అధికారులు, 187 మంది ఓపిఓలను కేటాయించినట్లు వివరించారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 241 మంది ప్రిసైడింగ్ అధికారులు, 723 మంది ఓపిఓలను కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. మొత్తంగా జిల్లాలోని 288 పోలింగ్ కేంద్రాలకు గాను 345 మంది ప్రిసైడింగ్ అధికారులు, 864 మంది ఓపిఓలు కలిపి మొత్తం 1036 మంది ఎన్నికల అధికారులను కేటాయించినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా నిర్వహించేందుకు ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో సమన్వయంతో విధులు నిర్వర్తిస్తూ పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.

## రవీంద్ర భారతి లో అవార్డుల ప్రదానం



**టీ మీడియా ఫిబ్రవరి9, భూర్గంపాడు** : హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీసు నేషనల్ ఆధ్వర్యంలో హైదరాబాదు రవీంద్ర భారతి లో 2026 కు గాను రాష్ట్రం మొత్తం లో ఒక 20 మందిని సెలెక్ట్ చేసి అవార్డు ల ప్రధానం చెయడం జరిగింది. భూర్గంపాడు మండలం సారపాక క చెందిన పరశురాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ కు సేవా రత్న అవార్డు, దేవులపల్లి సాయి కిరణ్ శర్మ కు జ్యోతిష రత్న అవార్డు, భద్రాచలం కు చెందిన కరకు ప్రసాద్ కు సాహస రత్న అవార్డు లను ప్రకటించి, హైదరాబాద్ రవీంద్ర భారతి లో ఇవ్వడం జరిగింది. మాట్లాడుతూ 7 సంవత్సరాల నుండి మేము కార్యక్రమాలను చేస్తున్నాము అని, సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మికంగా కార్యక్రమాలు చెయ్యడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని, మేము చేసే సేవలో నిజాయితీ ఉంది కాబట్టే మాకు ఈ గౌరవం దక్కిందని, ఇప్పటి వరకు మమ్మల్ని ఎవరు గుర్తించలేదని, మేము చేసిన సేవలను గుర్తించి మాకు ఈ అవార్డు లను ఇచ్చినటువంటి హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీసు నేషనల్ కి , కొంపల్లి సత్యనారాయణకి ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజావాణి దరఖాస్తులనుపరిష్కరించాలి



**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**టీ మీడియా ,ఫిబ్రవరి 9, ఖమ్మం:**ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామ సర్పంచ్ భవిత, గ్రామంలో ప్రజల నివాసాలకు దగ్గరలో ప్రజలకు హాని కలిగించే విధంగా బాయిలర్ రైస్ మిల్లులను ఏర్పాటు చేస్తున్నారని, దీనిని నిలిపి వేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ పీసీబీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన వి. శంకర్ నకిలి, కల్తీ కలుపు మందు వల్ల పంట నష్టం వచ్చిందని, కల్తి కలుపు మందు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవా లని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.ఖమ్మం అర్బన్ మండలం 14వ డివిజన్ కు చెందిన మహ్మద్ మహబూబ్ అలీ వెలుగు మట్ల రెవెన్యూ సర్వే నెంబర్ 95 లో అక్రమంగా ఆక్రమించిన భూమి, దానికి సంబంధించి పొందిన ఫేక్ పట్టా పాస్ పుస్తకంపై దర్యాప్తు చేసి రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం నగరం శ్రీరామ్ నగర్ కు చెందిన కే. చక్రపాణి తనకు 2016 నుంచి 2019 వరకు దివ్యాంగుల పెన్షన్ వచ్చిందని, తనకు ఆగిపోయిన దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్డిఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఈదమ్మకు 75 వేల రూపాయలు చెక్కు

**టీ మీడియా, ఫిబ్రవరి 9 ,తిరుమలాయపాలెం:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామానికి చెందినగుంజ ఈదమ్మ కి మోకాలు ఆపరేషన్ కొరకు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుములరేవంత్ రెడ్డి తక్షిణ ఆర్థిక సహాయం నిమిత్తం కోరగా, రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణం సమాచారం శాఖ మంత్రి
పొంగులేటి శ్రీనివాస్‌బిరెడ్డి చొరవతో,75000/- వేల రూపాయలు చెక్కుని, అందజేసిన,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులురామసహాయంబినరేష్ రెడ్డి సర్పంచ్ సంగబత్తుల స్వాతి సుమన్ రెడ్డి,ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బత్తుల వెంకటనారాయణ,వర్డ్ మెంబర్ బండారు రాంబాబు,చారి శ్రీరామ్, కట్టుకూరి శ్రీనివాస్ రెడ్డి,మాజీ సొసైటీ డైరెక్టర్ లింగయ్య,కాళ్ళ లింగయ్య,బోడ రమేష్, తదితరులు పాల్గొన్నారు.




## వ్యవసాయాన్ని అమెరికాకు తాకట్టు

**సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్**

**టీ మీడియా, ఫిబ్రవరి 9, కామేపల్లి**:భారతదేశ ఆర్థిక వ్యవస్థను, వ్యవసాయ రంగాన్ని కుదేలు చేసే విధంగా అమెరికా సామ్రాజ్యవాదంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.వి. రాకేష్ డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం కామేపల్లి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.?ఈ సందర్భంగా ఎన్.వి. రాకేష్ మాట్లాడుతూ అమెరికా నుండి వచ్చే ఆహార ఉత్పత్తులు, సరుకులపై సుంకాలను తగ్గిస్తూ కుదుర్చుకున్న ఈ ఒప్పందం వల్ల దేశీయ వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం ప్రభావం కేవలం వ్యవసాయంపైనే కాకుండా, పశుపాలన మరియు దేశీయ చిన్న తరహా పరిశ్రమలపై కూడా తీవ్రంగా ఉంటుందని, ఇది దేశ ఆర్థిక స్వావలంబనను దెబ్బతీస్తుందని పేర్కొన్నారు చిన్న, సన్నకారు రైతులు మరియు వ్యవసాయ రంగంపై ఆధారపడ్డ లక్షలాది మంది కూలీలు ఉపాధి కోల్పోయి, నిరుద్యోగ సమస్య మరింత జఠిలమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దేశానికి నష్టకరమైన ఇటువంటి ఒప్పందాలను ప్రజలు, ప్రజాస్వామికవాదులు ముక్తకంఠంతో ఖండించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు చల్ల రాజు కిషన్ సక్రాం రాము రాజేష్ దాస్ హరీష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## కరెంట్ షాక్ తో కేబుల్ ఆపరేటర్ మృతి

**టీ మీడియా, ఫిబ్రవరి09,సింగరేణి(కారేపల్లి):** సింగరేణి మండల కారేపల్లి కేంద్రానికి చెందిన కేబుల్ ఆపరేటర్ విద్యుత్ ఘాతంతో మృతి చెందిన సంఘటన సోమవారం మధ్యాహ్నం ఇల్లెందులో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి రజక బజారుకు చెందిన జూపల్లి లాలయ్య (41) ఇల్లెందు మండలంలో కేబుల్ ఆపరేటర్ గా పని చేస్తున్నాడు. ఇల్లెందు కరెంట్ ఆఫీస్ సమీపంలో ఖమ్మం ప్రధాన రహదారి పక్కన డిష్ కేబుల్ విద్యుత్ స్తంభాల పైనుండి లాగే క్రమంలో కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. లాలయ్యకు భార్య, నలుగురు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. సంఘటన స్థలాన్ని ఇల్లెందు పోలీసులు చేరుకొని మృతదేహాన్ని ఇల్లెందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గుండ్లురి నర్సు బాయమ్మ మృతి



**-పలువురు నివాళి**

**టి మీడియా, ఫీబ్రవరి 9, ఖమ్మం:**
1976 లో ఖమ్మం మామిళ్ల గూడెం లోని తన ఇంటి సమీపం లో హత్యకు గురి అయినా అమరులు సిపిఎం నేత కామ్రేడ్ గండ్లూరి కిషన్ రావు గారి సతీమణి, నర్సు బాయమ్మ గారు సోమవారం ఉదయం మరణించారు. ఆమెగారు ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం బాణాపురం సర్పంచ్ గా కూడా పనిచేశారు. పార్థివ దేహాన్ని సందర్శించి పలువురు శ్రద్ధాంజలి
ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.సనాతన బ్రాహ్మణ,భూస్వామి కుటుంబం కు చెందిన తన భర్త సిపిఎం నేత గ నాయకత్వం వహించిన,కూలి,భూపోరా రాటాలకు చెదోడు వాదోడు గ నిలిచారు. భర్త హత్య కు గురి అయినా ఆయన ఎత్తిన జండా తుది శ్వాశ విడిచే వరకు దించకుండ మోసారు.

**పలువురు నివాళు లు**

మరణ వార్త తెలియ గానే ఖమ్మం మామిళ్ల గూడెం గుండ్లురి సర్కిల్ (గ్రామీణ బ్యాంక్ రోడ్ )లోని వారి ఇంటికి వెళ్లి పలువురు నివాళు ళు అర్పించారు.రాజేశ్వరపురం కోపరేటివ్ షుగర్స్ మాజీ చైర్మన్ వనం నర్సింగ రావు,బ్రాహ్మణ సంఘం నాయకులు మారంరాజు వెంకటేశ్వర రావు,మాటూరి లక్ష్మీనారాయణ, సిపిఎం నాయకులు కళ్యాణం వెంకటేశ్వర రావు,వై విక్రమ్,మీరా, నవిన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**● అమర్లపూడి రాము**

**టి మీడియా, ఫీబ్రవరి 9, దమ్మపేట**
ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా సెక్రటిరియేట్ మెంబర్ అమర్లపూడి రాము పేర్కొన్నారు. సోమవారం తెలంగాణ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డా లక్ష్మినారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అమర్లపూడి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కార్మికులకు పేద ప్రజలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నదని, నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాలని రైతులకు నష్టం చేసే విత్తన చట్టం రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలని, నూతనంగా తీసుకొనివచ్చిన ఉపాధి హామీ చట్టంను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇలా పలు డిమాండ్లతో చేపట్టనున్న సార్వత్రిక సమ్మెకు వామపక్ష పార్టీలు, సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు.



## మహిళా సాధికారతకు మరో ముందడుగు

### -స్త్రీ శక్తి భవన్‌కు శంకుస్థాపన

**టీ మీడియా ,ఫిబ్రవరి 9, చివ్వెంల:** చివ్వెంల మండలంలోని గుంజలూరు గ్రామంలో మహిళల సంక్షేమం, స్వయం ఉపాధి, సాధికారత లక్ష్యంగా స్త్రీ శక్తి భవన్ నిర్మాణానికి సోమవారం గ్రామ సర్పంచ్ బొల్లికొండ సైదులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొల్లికొండ సైదులు మాట్లాడుతూ... "గ్రామంలోని మహిళలు ఆర్థికంగా బలపడాలంటే ఇలాంటి సదుపాయాలు ఎంతో అవసరం. స్త్రీ శక్తి భవన్ ద్వారా మహిళలకు శిక్షణ, సమావేశాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు నిర్వహించుకునే అవకాశం లభిస్తుంది.

మహిళలు తమ హక్కులు తెలుసుకొని స్వతంత్రంగా ఎదగేందుకు ఈ భవన్ ఒక కేంద్రంగా నిలుస్తుంది. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను గ్రామస్థాయిలో సమర్థంగా అమలు చేయడమే మా లక్ష్యం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ రాహుల్, వార్డు సభ్యులు పెదపోలు చందన వీరయ్య గౌడ్, కొనకంచి మల్లయ్య, కొప్పు సైదులు, బొల్లికొండ దుర్గయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సుంకరి గురవయ్య, దొనకొండ వీరయ్య పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ మండల యువజన నాయకులు దొనకొండ మహేష్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు సుంకరి ఉపేందర్ వర్మ, సంగిరెడ్డి లింగారెడ్డి, కొప్పు వీరస్వామి, కొప్పు భద్రాద్రి, యక్కటి శ్యామ్ సుందర్ రెడ్డి, ఐతరాజు రామ్మల్లు, కొనకంచి శ్రీను, పెదపోలు నారాయణ, వడ్లకొండ హరీష్, కొప్పు శ్రీను, సంఘ బంధం లీడర్లు కొనకంచి అంజమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మి, విబికే మయూరి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## వాయు కాలుష్యం.. శబ్ద కాలుష్యం

### -ప్రాణాపాయ స్థితిలో చిన్నారులు

**టీ మీడియా ,ఫిబ్రవరి 9, సత్తుపల్లి:** సత్తుపల్లి ప్రభుత్వ హాస్పిటల్ నందు జరిగే ప్రభుత్వ కట్టడాల వలన పక్కనే ఉన్న గాంధీ నగర్ రోడ్ నెంబర్ 12లో నివసించే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు ముఖ్యంగా చిన్నపిల్లలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. అక్కడ ఉండే పసి పిల్లలకు ఆ కట్టడాల నుండి వచ్చే దుమ్ము వలన విపరీతమైన నిమ్ము దగ్గు, జలుబు వంటి ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలకు వేలు దారబోసి హాస్పిటల్ చుట్టూ తిరుగుతూ అనేక ఇబ్బందులు పడుతున్నామని లబోదిబోమంటున్నారు. కట్టడాల నిర్మాణం చేయిస్తున్న కాంట్రాక్టర్ కు పట్టాలు కట్టి పనులు చేయించండి ఆ దుమ్ము వలన పసి పిల్లలకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి అని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న వినిపించుకోకుండా అలాగే నిర్లక్ష్యం చేస్తున్నార స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదే విషయమై సత్తుపల్లి శాసన సభ్యురాలు అయిన మట్ట రాగమయి ఎమ్మెల్యే. దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. సమస్యను ప్రభుత్వం చొరవ తీసుకొని సత్తుపల్లి ప్రభుత్వ హాస్పిటల్ చుట్టూ ఉన్న పసి పిల్లలకు ఆరోగ్య సమస్యల నుండి కాపాడాలని కోరుతున్నారు.

## బస్సు బైక్‌ను ఢీ కొట్టింది, కాలు పూర్తిగా విరిగింది

**టీ మీడియా ,ఫిబ్రవరి 9, బూర్గంపాడు** : మోరంపల్లి బంజర వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో టూవీలర్ నడిపిన ప్రవీణ్ తీవ్ర గాయాల పాలయ్యాడు. అశ్వాపురం మండలం సర్వపాడు బంజర గ్రామం కి చెందిన ఈ 35 ఏళ్ల వ్యక్తి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును ఢీకొట్టడంతో ఒక కాలు పూర్తిగా విరిగిపోయింది. మోరంపల్లి బంజర ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్నారు.ఆసుపత్రి వైద్యుల ప్రకారం, ప్రవీణ్ పరిస్థితి స్థిరంగా ఉంది కానీ కాలు ఫ్రాక్చర్ సీరియస్.



రంధ్రాలు పెట్టి సర్జరీ చేయాల్సి ఉంటుందని చెప్పారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని, బస్సు డ్రైవర్‌పై రోడ్డు రవాణా చట్టం కింద కేసు నమోదు చేశారు. బస్సు లైసెన్స్, ఇన్సూరెన్స్ వివరాలు సేకరిస్తున్నారు. బంజర రోడ్డు ప్రాంతంలో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేశారు. మండలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువవుతున్నాయి. వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలి, హెల్మెట్ ధరించాలని పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి ప్రమాదాలను నివారించడానికి రోడ్డు మరమ్మత్తులు, సైన్ బోర్డులు అవసరమని స్థానికులు కోరారు.

# జింకలగూడెం క్రాసర్ మిల్లు వద్ద ట్రాక్టర్ బైకు ఢీ

**టీ మీడియా, ఫిబ్రవరి 9, బూర్గంపాడు :** జింకలగూడెం క్రాసర్ మిల్లు వద్ద ట్రాక్టర్, బైకు ఎదురెదురుగా ఢీకొనటంతో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ మీద వెళ్తున్న ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు సంభవించాయి. స్థానికుల సమయోచిత సహాయంతో బాధితుడిని గవర్నమెంట్ హాస్పిటల్ మొరంపల్లిబంజర్‌కు తీసుకెళ్లారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉంది.సోమవారం ఉదయం ఈ సంఘటన జరిగింది. క్రాసర్ మిల్లు వద్ద అధిక వేగంతో వచ్చిన ట్రాక్టర్ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్ మీద ఉన్న వ్యక్తి రోడ్డు మీద పడిపోయి తల, కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమీపంలో ఉన్న స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని 108 ఆంబులెన్స్‌కు సంప్రదించి, బాధితుడిని బంజర్ ఆసుపత్రికి మార్చారు. డాక్టర్లు అత్యవసర చికిత్సలు ఇస్తున్నారు.ఈ ప్రాంతంలో క్రాసర్ మిల్లు కారణంగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా రాత్రి సమయంలో ఆ ప్రాంతంలో లైట్లు ఏర్పాటు లేకపోవడం వల్ల చాలా సంఘటనలు చోటుచేసుకున్నాయి. మిల్లుకు వచ్చే లారీలు, ట్రాక్టర్లు అధిక స్పీడ్‌తో వెళ్లి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఇక్కడ భారీ వాహనాల రద్దీ వల్ల సాధారణ ప్రజలు భయంగా ఉంటున్నారు. ఈ మిల్లు యాజమాన్యం ఎందుకు భద్రతా చర్యలు తీసుకోవట్లేదు. రాత్రి లైట్లు, స్పీడ్ బ్రేకర్లు, సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఎవరిది, వాహన డ్రైవర్లు అధిక వేగం లేకుండా నియంత్రించాల్సిన ఏర్పాట్లు ఎందుకు లేవు, అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే మరిన్ని ప్రాణాలు కోల్పోవచ్చని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిల్లు నిర్వహణలో రోడ్డు భద్రతను ప్రాధాన్యత ఇవ్వాలని అందరూ డిమాండ్ చేస్తున్నారు.పోలీసులు సంఘటనపై కేసు నమోదు చేసి ట్రాక్టర్ డ్రైవర్‌ను అరెస్టు చేశారు. దర్యాప్తు



జరుగుతోంది. ఈ ప్రమాదాలను అరికట్టడానికి మిల్లు అధికారులు, రవాణా శాఖ, స్థానిక పాలకులు కలిసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు. రోడ్డు భద్రత కోసం అందరూ జాగ్రత్తలు పాటించాలని పోలీసులు సూచించారు.



## భద్రాచలం దేవస్థానం మహా శివరాత్రి వేడుకలు

**టీ మీడియా ఫిబ్రవరి 9, భద్రాచలం టౌన్ :** భద్రాచలం శ్రీ సీతా రామ చంద్ర స్వామి దేవస్థానం నందు 15-02-2026 న మహా శివరాత్రి సందర్భంగా దేవస్థానం కు ఉపాళయమైన శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి (శివాలయం) ఆలయం నందు తెల్లవారు జామున ఉదయం 4 గంటల నుండి 11 గంటల వరకు రుద్రాభిషేకం, మద్యాహ్నం 1 గంట నుండి 2 గంటల వరకు సామూహిక బిల్వార్చన, సాయంత్రం 5 గంటలకు రుద్ర హోమం, 9 గంటల నుండి 1 గంట వరకు లింగోద్భావకాల మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాత్రి 2 గంటలకు శ్రీ స్వామివారి కల్యాణోత్సవం, అనంతరం 16-02-2026 సాయంత్రం 7 గంటలకు గ్రామోత్సవం జరుగు నని, మహా శవరాత్రి సందర్భంగా జరగనున్న ఈ విశేష కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములను స్వీకరించి శ్రీ స్వామి వారి కృప కటాక్షములు పొంది, స్వామి వారి కృపకు పాత్రులు కావలసిందిగా కోరుచున్నాము అని, శ్రీ భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయ దేవస్థానం వారు పత్రిక ప్రకటన విడుదల చెయ్యడం జరిగింది.

## ˘గాడిలో పడ్డ యూరియా యాప్

నిలబడడం, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం, యూరియా తెప్పించడం మొదలుకొని పంపిణీ వరకు కత్తి మీద సాముగా మారిన యూరియా పంపిణీ ఇప్పుడు ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా సాగుతోంది.

**సాంకేతిక సమస్యల పరిష్కారానికి కృషి**

మహబూబాబాద్ జిల్లాలోని పలు ఏజెన్సీ గ్రామాల్లో సెల్ ఫోన్ నెట్వర్క్ సమ స్య నెలకొంది. అయితే ఆయా ప్రాంతాల్లో పనిచేస్తున్న నెట్ వర్క్ ప్రొవైడర్ వినియోగిస్తున్న యువత, అంగన్వాడి, పంచాయతీ కార్యదర్శులు, ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగుల ద్వారా ఏవో, ఏఈఓలు రైతులకు అవసరమైన యూరియాను పొందే విధంగా అవగాహన కల్పిస్తున్నారు. రైతులు లింక్ చేయబడ్డ ఫోన్ నెంబర్ ద్వారా పనిచేసే ప్రొవైడర్ వినియోగిస్తున్న వారి ఫోన్ నెంబర్ నుంచి యూరియా బుక్ చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

అలాగే మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న సెల్ఫోన్ ప్రొవైడర్ కు రైతులను మార్చుకునే విధంగా ప్రోత్సహిస్తున్నారు. దీనికి తోడు తమకు అందుబాటులో ఉన్న ఎరువుల షాపుకు వెళ్లి అక్కడే యాప్ ద్వారా బుక్ చేసుకుని యూరియా పొందే విధంగా ఎరువుల షాపు వద్ద వాలంటీర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఎరువుల షాపు యజమానుల సహకారంతో సులువుగా యూరియా పంపిణీకి చర్యలు చేపట్టారు.

**ఇబ్బంది పోయింది**

మొన్నటివరకు యూరియా కోసం పడరాన్ని పాట్లు పడ్డాం. ఇప్పుడు యాప్ ద్వారా సులభంగా యూరియా దొరుకుతుండడంతో ఇబ్బంది తొలగిపోయింది. ఫోన్లో నాకు అందుబాటులో ఉన్న షాపులో యూరియా స్టాక్ చూసుకొని బుక్ చేసుకున్నాను. గతంలో మాదిరిగా మా మండలానికి వెళ్లి క్యూ లైన్ లో నిలబడి, ఒకరోజు టోకెన్, ఒకరోజు యూరియా తీసుకునే ఇబ్బంది తొలగిపోయింది. యాప్ బుకింగ్ ద్వారా కేసముద్రంలో వ్యక్తిగత పనుల కోసం వెళ్లి అక్కడి నుండే సులభంగా యూరియా తెచ్చుకున్నాను. ఇదే పద్ధతిని వచ్చే వానకాలంలో కూడా అమలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.



## నీరు లేక ఎండుతున్న మొక్కజొన్న

### - సాగర్ జలాల కోసం రోడ్డెక్కిన రైతులు

**టీ మీడియా ,ఫిబ్రవరి 9, కొణిజర్ల :** కొణిజర్ల మండలం పరిధిలోని అన్నదాతల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. దుక్కు దున్ని విత్తనం నాటినప్పటి నుండి ఎంతో కష్టపడి పెంచిన మొక్కజొన్న పంట, చేతికొచ్చే తరుణంలో నీరు లేక ఎండిపోతుండటంతో రైతులు తల్లడిల్లిపోతున్నారు. ఎన్ఎస్పీ (చీప్రా) కాల్వ ద్వారా నీటి విడుదల నిలిపివేయడాన్ని కొణిజర్ల మండలం పరిధిలోని గొబ్బగుర్తి, రాంపురం, అంజనాపురం సహా పక్క గ్రామాల రైతులు ఈ ఏడాది అధిక విస్తీర్ణంలో మొక్కజొన్న పంటను సాగు చేశారు. అయితే సరిగ్గా పంట గింజ కట్టి, రైతు ఇంటికి చేరాల్సిన తరుణంలో నాగార్జున సాగర్ కాల్వ నీటిని అధికారులు నిలిపివేశారు. దీంతో పొలాలు బీటలు వారి పంట నిలువునా ఎండిపోతోంది.ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ ఆగ్రహించిన రైతులు, గొబ్బగుర్తి గ్రామం వద్ద పల్లిపాడు నుండి ఏన్కూర్ వెళ్లే ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ లక్షలాది రూపాయలు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టామని, ఇప్పుడు నీరు ఇవ్వకపోతే తాము ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎన్ఎస్పీ కాల్వ ద్వారా సాగునీటిని విడుదల చేసి తమ పంటలను కాపాడాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అప్పటివరకు రోడ్డుపై నుండి కదిలేది లేదని భీష్మించుకోవడంతో వాహనాల రాకపోకలు భారీగా నిలిచిపోయాయి.

## విద్య ప్రతి విద్యార్థికి దిక్సూచి

### కఠిన శ్రమ చేస్తే విజయం

- సాహితీ జూనియర్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సభలో జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి

**టీ మీడియా ,ఫిబ్రవరి 9, ఇల్లందు**

ప్రతి విద్యార్థి రోల్ మోడల్ తయారవుతూ విజయాలు సాధించా లంటే దీక్ష, పట్టుదలతో చదవాలని విద్య ప్రతి విద్యార్థికి దిక్సూచి ఇల్లెందు మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. స్థానిక సాహితీ జూనియర్ కళాశాలలో సోమవారం జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థుల వీడ్కోలు సభలో ఆమె మాట్లాడారు. ఇంటర్మీడియట్ విద్య ప్రతి విద్యార్థికి దిక్సూచిలాంటిదని, జీవితాలను సరి చేసుకోవలసిన సమయం కూడా




ఇదేనని, కాబట్టి లక్ష్య సాధనతో చదవాలని ఆమె సూచించారు. అనంతరం కళాశాల యజమాన్యం తరపున డైరెక్టర్ నాగిరెడ్డి నిర్మల దంపతులు జడ్జిని శాలవాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.రామలింగేశ్వరరావు, సాహితి డైరెక్టర్లు డాక్టర్ కెఎస్‌వి సుధాకర్, మాచినేని శ్రీనివాస్, ప్రిన్సిపల్ గుజ్జర్లపూడి రాంబాబు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.